ఇచ్చట వాహనాలు నిలపలేం!

ఇటీవల ఒక ప్రయాణికుడు ఖమ్మం రైల్వే స్టేషన్‌కు వచ్చి తన వాహనాన్ని పార్కింగ్ చేశాడు. రెండు రోజుల అనంతరం వాహనాన్ని తీసుకెళ్లేందుకు పార్కింగ్ వద్దకు వచ్చి అడగగా పార్కింగ్ వారు చెప్పిన రేట్లను చూసి షాక య్యాడు. రెండు రోజులకు (48) గంటలకు రూ.485 వసూలు చేయడంతో వారితో వాగ్వా దానికి దిగాడు. మాకు రైల్వే శాఖ చెప్పింది.. బోర్డు కూడా పెట్టామని.. దీని ప్రకారమే వసూ లు చేస్తామని.. ఎంత వస్తే అంత కట్టాల్సిందేనని బిల్లును చేతిలో పెట్టారు. బతుకు జీవుడా అను కుంటూ ఆ ప్రయాణికుడు దబ్బులు కట్టి వాహ నాన్ని తీసుకెళ్లాడు. ఇలా పలువురు వాహనాలు పార్కింగ్ చేసి దోపిడీకి గురయ్యామని వాపో యారు. ఖమ్మం నుంచి హైదరాబాద్, విజయ వాడకు వెళ్తేనే రూ.100 నుంచి 200 వరకు చార్జీలు అవుతాయి అలాంటిది వాహనాలను పెడితే ఇంతకు నాలుగిం తలు వసూలు చేయడం సబబు కాదని ప్రయాణి కులు ఆందోళన చెందు తున్నారు.



రెండు రోజులకు వచ్చిన బిల్లు


ఖమ్మం రైల్వే స్టేషన్

రైల్వే పార్కింగ్‌లో నిలువు దోపిడీ

- అడ్డగోలు వసూళ్లతో రైలు టికెట్ల కంటే భారం
- చోద్యం చూస్తున్న రైల్వే శాఖ అధికారులు

ఖమ్మం రాపర్తినగర్: రైల్వే అధికారుల నిర్లక్ష్యం కార ణంగా ఖమ్మం రైల్వే స్టేషన్‌లో వాహనాల పార్కింగ్ చేసేందుకు వేళ్లిన వారిని నిలువు దోపిడీ చేస్తు న్నారు. రైళ్లలో ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యా ర్థం ఏర్పాటు చేసిన వాహనాల పార్కింగ్‌లో భారీ మొత్తంలో గుంజుతున్నారు. ఏదో వాహనం పెడు దామని వస్తే జేబులకు చిల్లులు పడుతున్నాయని ప్రయాణికులు నిత్యం గొడవలు పడుతూనే ఉన్నారు. ఇంత జరుగుతున్న ఖమ్మం రైల్వే అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు కాని సమస్యను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిద్దాం అనే యోచనకు రాకపోవడం బాధ కారం. ఖమ్మం రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ బాగా ఉండటంతో పార్కింగ్ రేట్లను ఇష్టానుసారం గా వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి.

మూడు చోట్ల పార్కింగ్..

ఖమ్మం రైల్వేస్టేషన్లో పార్కింగ్‌లకు మూడు స్థలాలు కేటాయించారు. ఇందులో ఒకటో నంబర్ ప్లాట్‌ఫాం కు రెండు ఉండగా రెండో నంబర్ ప్లాట్‌ఫాం వైపు మరొకటి ఉంది. మూడు పార్కింగ్‌ల్లో సంబంధిత కాంట్రాక్టర్ వాహనాలకు పార్కింగ్ చేసుకుని వసూ లు చేస్తున్నారు. అయితే నిబంధనల ప్రకారం సౌక ర్యాలు ఉండాల్సి ఉండగా దీనికి భిన్నంగా ఉన్నా యని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఒకటో నం బర్ ప్లాట్‌ఫాం వద్ద ఉన్న రెండు పార్కింగ్ స్థలాల్లో ప్రధానమైన పార్కింగ్ స్థలమే కాకా రైల్వేస్టేషన్‌కు ఎదురుగా ఉన్న పార్కింగ్‌లో ఏలాంటి నియమ నిబంధనలు లేకుండానే గంటకు రూ.20 వసూలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా రైల్వే శాఖకు సంబంధం లేకుండా పక్కనే ఉన్న స్థలంను కేటాయించే విధంగా అధికారులు చొరవ చూపా ల్సిన అవసరం ఎంతైన ఉందని ప్రయాణికులు కోరుతున్నారు. నిత్యం రైల్వే పార్కింగ్ సిబ్బందితో గొడవలు పడకుండా ఉండేందుకు కొద్దిగా స్థలం కేటాయించే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధు లు చొరవ చూపించాల్సిన అవసరం ఎంతైన ఉందని డిమాండ్ చేస్తున్నారు.

అనుకోకుండా పార్కింగ్ చేస్తే అంతే..


పార్కింగ్ చార్జీల బోర్డు

కొద్ది మంది ప్రయాణికులు అనుకోకుండా ప్రయాణించాల్సి వస్తే తమ వాహనాలను ఆక్కడే పెట్టి పోవడంతో పార్కింగ్ సంబంధించిన బాధ్యులు ప్రధాన పార్కిం గ్‌కు తీసుకెళ్లి అక్కడ ఉంచుతున్నారు. అప్పుడు వాహనదారుడు వచ్చినప్పుడు బం డి ఏది అని అడిగితే వారికి తెలియదనే సమా ధానం చెప్పి సదరు వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేస్తానంటే వెంటనే మీ బండి ప్రధాన పార్కింగ్‌లో ఉందంటారు. వారం రోజులు దాటితే మాత్రం పార్కింగ్ వారికి పండగే. గుర్తు తెలియని వ్యక్తులు వాహ నాలను తీసుకొచ్చి అక్కడ పార్కింగ్ చేసి వెళ్తారు. ఆ వాహనాలు నెలల కొద్ది ఉండటం తో సదరు వాహనాల భాగాలను విడివడిగా చేసి అమ్ముకుంటున్నారనే ఆరోప ణలున్నాయి. ఇలాంటి వాటిపై రైల్వే పోలీసు లకు సమాచారం ఇవ్వాలి. అందులో పని చేసే వారు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గతంతో అమ్ముకురనే ఆరోపణలున్నాయి. అంతేగాక పంపకాల్లో తేడాలు రావడంతో ఘర్షణలు కూడా జరిగినట్లు సమాచారం. ఇలాంటి మోసాలు ఖమ్మం రైల్వే అధికారు లకు తెలిసిన పట్టించుకోవడం లేదనే విమర్శ లున్నాయి.

ఖమ్మంలో 'హెల్త్ మార్కెట్' ఏర్పాటుకు చర్యలు

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మంలో సహజ సిద్ధమైన ఉత్పత్తులతో కూడిన హెల్త్ మార్కెట్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం నగరం లోని వీడీవోస్ కాలనీలో ఉన్న సమీకృత మార్కె ట్‌ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ మార్కెట్ లక్ష్యాల మేరకు నిర్వహణ లేకపోవటం, నాన్‌వెజ్ మార్కెట్ నిరుపయోగంగా ఉండటాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆర్గానిక్ ఉత్పత్తుల విక్రయా నికి ఈ మార్కెట్‌ను వినియోగించే విధంగా తీసు కునే అంశాన్ని పరిశీలించారు. మార్కెట్‌లో కనీస సౌకర్యాలు కల్పించాలని, ఆకర్షనీయంగా రంగులు వేయాలని, రైతులకు స్టాళ్లు కేటాయించాలని అధికారులకు సూచనలు చేశారు. పది రోజుల్లో ఆర్గినిక్ హెల్త్ మార్కెట్‌గా అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులను ఆదేశించారు. దళారులు లేకుండా రైతులు నేరుగా తమ ఉత్పత్తులను అమ్ము కునే విధంగా వ్యవస్థను పటిష్ట పర్చాలని అధికారు లను ఆదేశించారు. ఆర్గానిక్ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందని, ఆ ఉత్పత్తుల విక్రయానికి ఒక వేదిక అవసరమన్నారు. సహజ సిద్ధంగా పంటలు పండించిన రైతులు, ఉత్పత్తిదారులు, వినియోగ దారులకు ప్రయోజనం కలిగే విధంగా ప్రత్యేక మార్కెట్‌కు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదే శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి ఎంవీ.మధుసూదన్, మున్సిపల్ ఈఈ కృష్ణలాల్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎంఏ అలీం, నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ షఫీయుల్ల తదితరులు పాల్గొన్నారు.

కేఎంసీ సమాచారం..

వార్డు ఆఫీసర్లకు సీట్లు కేటాయించాలి: కమిషనర్ అభిషేక్ అగస్త్య


సూచనలు చేస్తున్న కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మంమయూరిసెంటర్: నగర పాలక సంస్థలో వార్డు ఆఫీసర్లందరూ ఒకే చోట ఉండి విధులు నిర్వ ర్తించేలా ఏర్పాట్లు చేయాలని కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అహ్మద్ షఫీ ఉల్లాను ఆదేశించారు. సోమవారం కేఎంసీలోని రెవెన్యూ విభాగం గదులు, బిల్లు కలె క్టర్లు వార్డు ఆఫీసర్లు, మెప్మా విభాగం, కంట్రోల్ రూం, శానిటరీ సూపర్‌వైజర్ గదులను పరిశీలిం చారు. రెవెన్యూ విభాగంలో ఆర్‌ఐలు అంతా ఒకే చోట కూర్చోవాలని, వారి వెనుక వారి పరిధిలోని డివిజన్ల నంబర్లతో కూడిన బ్యానర్ ఏర్పాటు చేయా లని ఆర్ఐ, ఆర్‌వోలకు సూచించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ... జోనల్ ఆఫీసులు మినహా సెంట్రల్ జోన్‌తో పాటు కేఎంసీ కార్యాల యంలో ఉండే వార్డు ఆఫీసర్లకు టేబుళ్లు, కూర్చీలు ఒకే చోట ఏర్పాటు చేయాలన్నారు. కమిషనర్ ఆదే శాలతో రెవెన్యూ విభాగం అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కార్యాలయంలోని ఏ బ్లాక్‌లో గ్రౌండ్ ఫ్లోర్‌లో పౌరులకు అందుబాటులో ఉండను న్నారు. మెప్మా జిల్లా, టౌన్ అధికారులు రెండో ఫ్లోర్ లోని బీ బ్లాక్‌లో ఉండనున్నారు.

గ్రీవెన్స్‌లో ఫిర్యాదుల స్వీకరణ..
కేఎంసీలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో ప్రజల నుండి కమిషనర్ అభిషేక్ అగస్త్య స్వీకరించారు. గ్రీవెన్స్‌లో 21 ఫిర్యాదులు అందగా వాటిలో అధికంగా రెవెన్యూ విభాగంకు సంబంధించినవే ఉన్నాయి. ఈ ఫిర్యాదులను సంబంధిత అధికారులకు అంద జేసి వాటిని సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు.

ఆర్‌ఐలకు ల్యాప్‌టాప్‌లు
కేఎంసీలోని రెవెన్యూ విభాగంలో విధులు నిర్వహి స్తున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లకు ల్యాప్‌టాప్‌లను సమ కూర్చారు. రెవెన్యూ విభాగానికి సంబంధించి పౌర సేవలను వేగవంతం చేసేలా ఒక్కో రెవెన్యూ ఇన్ స్పెక్టర్‌కు ఒక్కో ల్యాప్‌టాప్‌ను కమిషనర్ అభిషేక్ అగస్త్య అందజేసి ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరించేలా పనిచేయాలన్నారు. ఆర్‌ఐలకు సహాయకులుగా కంప్యూటర్ ఆపరే టర్లను కేటాయించేందుకు కసరత్తు చేస్తున్నారు.

విద్యుత్ స్తంభాలు తొలగించాలి


స్తంభాల ప్రాంతాన్ని పరిశీలిస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మంలోని సరితాక్లీనిక్ సెంటర్ పై భాగాన ఉన్న గుట్టపై అత్యంత ప్రమాద కరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించి వాటి స్థానంలో నూతన స్తంభాలను ఏర్పాటు చేయాలని సీపీఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రం డిమాండ్ చేశారు. ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వ ర్యంలో సోమవారం ఆ ప్రాంతాన్ని సందర్శించి ఆయన మాట్లాడుతూ.. సరితా క్లీనిక్ సెంటర్ గుట్టపై దశాబ్దాలుగా వందల కుటుంబాలు ని వాసం ఉంటున్నాయని, కానీ వారికి కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో కార్పొరేషన్ అధికారులు విఫలం చెందాన్నారు. అనంతరం సమస్యలపై కార్పొరేషన్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుద ర్శన్, హుస్సేన్, భిక్షం, రమాదేవి, లక్ష్మణ్ ఉన్నారు.

నేడు రైతులకు అవగాహన సదస్సు

రఘునాథపాలెం: రాబోయే వానాకాలం పంటలైన వరి, పత్తి పంటల యాజమాన్యంపై రైతులకు అవ గాహన కల్పించేందుకు నేడు (మంగళవారం) ఉదయం 10 గంటలకు వీవీపాలెం గ్రామంలోని రైతువేదికలో శాస్త్రవేత్తల అవగాహన సదస్సు నిర్వ హించనున్నట్లు ఏఓ ఉమామహేశ్వరరెడ్డి సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పంటల యాజమాన్యంలో రైతులకు ఉన్న సందే హాలను నిపుణులు నివృత్తి చేస్తారని, వ్యవసాయం లో నూతన పద్ధతులు, శాస్త్రీయ పద్ధతులపై శిక్షణ అందిస్తారని తెలిపారు.

బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

రఘునాథపాలెం: మండలంలోని చిమ్మపూడికి చెం దిన దొంతు వసంత ఇటీవల మృతి చెందింది. ఈ మేరకు బాధిత కుటుంబాన్ని సోమవారం మాజీ ఉపసర్పంచ్ గుత్తా వెంకటేశ్వర్లు పరామర్శించారు. అనంతరం 50 కేజీల బియ్యం వితరణగా అందజే శారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

సుందరయ్య జీవితం ఆదర్శనీయం


ఖమ్మంరూరల్: నివాళులర్పిస్తున్న నాయకులు


ఖమ్మంఅర్బన్: సుందరయ్య కటౌట్లతో ర్యాలీ..

ఖమ్మంరూరల్: మార్కిస్ట్ యోధుడు, దక్షిణ భారత కమ్యూనిస్టు నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుద ర్శన్‌రావు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన సుందరయ్య వర్ధంతి కార్యక్రమాల్లో సుంద రయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో నాయకులు నంద్ర ప్రసాద్, ప్రతాపనేని వెంకటేశ్వరరావు, వి.సుదర్శన్‌రెడ్డి, అంతిని వీరయ్య, చెరుకూరి వెంకటనర్సయ్య, రామకృష్ణ, బొప్పి రవి, వెంకటయ్య, పుల్లారెడ్డి పాల్గొన్నారు.

ఖమ్మంఅర్బన్: పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో బలమైన ప్రజా ఉద్యమం నిర్మిస్తామని సీఎం నేత లు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఈ మేరకు సుందరయ్య వర్ధంతి సంద ర్భంగా పార్టీ ఖానాపురం హవేలీ కమిటీ ఆధ్వర్యం లో 40 మంది రెడ్‌షర్ట్ వాలంటీర్లు సుందరయ్య బొమ్మలతో టీషర్టులు ధరించి, 40 ఎర్రజెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కమిటీ కార్యదర్శి దొంగల తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బుగ్గ వీటి సరళ, డివిజన్‌కార్యదర్శి వై.విక్రం, నాయకులు బొంతు రాంబాబు, యర్రా శ్రీనివాసరావు, బం డారు రమేష్, పిన్నింటి రమ్య, తుమ్మ విష్ణువర్ధన్, పారుపల్లి ఝాన్సీ, జబ్బార్, ఎస్కె.మీరా సాహెబ్, ఎస్.నవీన్ రెడ్డి, తాళ్లపల్లి కృష్ణ, బోడపట్ల సుదర్శన్, శ్రీనివాస్, బత్తిన ఉపేందర్, ఎస్‌కె.నాగుల్ మీరా, వజినేపల్లి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు వెల్లంపల్లి వెంకట్రావు, యర్రా గోపి, గాలి వెంకటాద్రి, కత్తుల అమరావతి, పోతురాజు వెంకటి పాల్గొన్నారు.

నేలకొండపల్లి: మండలంలోని బైరవునిపల్లి, చెన్నారం గ్రామాల్లో ఉపాధి హామీ పనుల వద్ద సుం దరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. సీపీఎం మండల కార్యదర్శి కెవీ.రెడ్డి, మాజీ ఎంపీపీ రచ్చా నరసింహారావు, మారుతి కొం డలరావు, బొడ్డు మధు, పెద్దపాక మల్లేశ్వరరావు, భాస్కర్‌రావు, రావెళ్ల ఆజయ్, లావణ్య, సురేష్, కోటేశ్వరరావు, మధుబాబు, సామ్రాజ్యం, తిర పమ్మ, పిట్టల నర్సమ్మ, జిడుగు బాబు, సుగుణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల కార్యద ర్శి శ్రీను నాయకులు తుల్లూరి నాగేశ్వరరావు, మహేందర్, ప్రభాకర్, వెంకన్న, కొమ్ము నాగేశ్వర రావు, మట్టా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కామేపల్లి: మండలకేంద్రంలోని సీపీఎం కార్యాల యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దుగ్గి కృష్ణ, అంబటి శ్రీనివాస రెడ్డి, భాగం రామారావు, మంగీలాల్, అడప ఉపేం దర్, నాగభూషణం, కిన్నెర రామచంద్రయ్య, డేగల రాంబాబు, బాబుసింగ్, పాపారాణి, శ్రీకాంత్, రాఘవులు, అప్పయ్య, ఎట్టి రాములు పాల్గొన్నారు.

క్లుప్తంగా

బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్లు

ఖమ్మం అర్బన్ తహసీల్దార్‌గా సైదులు..


శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది

ఖమ్మంఅర్బన్: ఖమ్మం అర్బన్ తహసీల్దార్‌గా డి.సైదులు సోమవారం విధుల్లో చేరారు. ఇప్పటి వరకు తహసీల్దార్‌గా పనిచేస్తున్న రవికుమార్ కూసుమంచికి బదిలీ కాగా, మహ బూబాబాద్ జిల్లా నుండి సైదులు ఖమ్మం జిల్లాకు వచ్చారు. ఆయన బాధ్యతలు స్వీకరిం చిన సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్, ఆర్ ఐలు, రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది సైదు లును కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రఘునాథపాలెం తహసీల్దార్‌గా శ్వేత..



రఘునాథపాలెం: రఘునాథపాలెం తహసీల్దార్‌గా ఎస్.శ్వేత సోమవారం బాధ్యతలు స్వీకరిం చారు. ఇప్పటి వరకు ఈ స్థానంలో పనిచేస్తున్న లూథర్ విల్సన్ తిరు మలాయపాలెం తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. మహబూబాబాద్ జిల్లా నుండి వచ్చిన శ్వేతను డిప్యూటీ తహసీల్దార్, ఆర్ ఐలు, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

తిరుమలాయపాలెం తహసీల్దార్‌గా విల్సన్



తిరుమలాయపాలెం: తిరుమలాయపాలెం తహసీల్దార్‌గా విల్సన్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరిం చారు. నూతన తహ సీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన విల్సన్‌ని కార్యాలయ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిస్థితు లను సిబ్బంది ద్వారా తెలుసుకున్నారు.

28న సినీ సంగీత విభావరి


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో ఈనెల 28న సినీ నటుడు దివంగత నందమూరి తారక రామా రావు 102 జయంతి సందర్భంగా 'పుణ్యభూ మి నాదేశం నమో నమామి' సినీ సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వ హణ సంస్థ అధ్యక్షులు మల్లిఖార్జున్ మన్నేపల్లి తెలిపారు. ఈ మేరకు సోమవారం సంస్థ కార్యాలయంలో కార్యక్రమానికి సంబంధిం చిన పోస్టర్లను నిర్వాహకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు మాట్లా డుతూ.. ఎన్టీఆర్ సేవలను స్మరిస్తూ సినీ సం గీత విభావరి కార్యక్రమం, సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆర్గనైజర్ ఇసనపల్లి నగేష్, గాయకు లు వీవీ రెడ్డి, ఇంద్రనోమిక సంగీత నాట్యాలయం అధినేత ఎస్వీ రమణ, మధు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	హిట్: ది థర్డ్ కేస్
వినోద	# సింగిల్
సాయిరాం	ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్ లైన్
ఆదిత్య	యమదొంగ
శ్రీనివాస	ఎలెవన్, దేశముదురు

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	20	బచ్చలికూర	4
వంకాయ	30		20
బెండకాయ	26	పాలకూర	4
పచ్చిమిర్చి	40		20
కాకర	60	చుక్కకూర	3
బీర	56		20
దొండ	24	తోటకూర	4
పొట్లకాయ	40		20
చిక్కుడు	108	గోంగూర	4
గోరుచిక్కుడు	50		20
క్యాబేజీ	20	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	35		20
ఆలుగడ్డ	26	కొత్తిమీర	1
చామగడ్డ	40		30
క్యారెట్	52	పుదీన	1
క్యాప్సికం	66		20
బీట్‌రూట్	30	-ఖమ్మం వ్యవసాయం	

ఆపరేషన్ సిందూర్ పాకిస్తాన్‌కు చెంపపెట్టు


తిరంగా ర్యాలీలో నాయకులు, తదితరులు

ఖమ్మం మామిళ్లగూడెం: ఉగ్రవాదంపై కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ పేరుతో చేసిన యుద్ధం పాకిస్తాన్‌కు చెంపపెట్టు లాంటిదని బీజేపీ జిల్లాఅధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. ఆప రేషన్ సిందూర్ విజయవంతంపై సోమవారం ఖమ్మం నగరంలో తిరంగయాత్ర ఖమ్మం ట్యాంక్ బండ్ నుంచి సర్దార్ పటేల్ స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించారు. ట్యాంక్‌బండ్ వద్ద మాజీ ఆర్మీ జవాన్లను నెల్లూరు కోటేశ్వరరావు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం చిన్నారులు చేసిన నృత్యాలు జాతీయ వాదులను అలరింపజే శాయి. ఈ కార్యక్రమంలో సన్నె ఉదయ్‌ప్రతాప్‌తో పాటు పార్టీలకతీతంగా జాతీయవాదులు, దేశ అభి మానులు, యువకులు, మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలని ఆందోళన


రాస్తారోకో చేస్తున్న నాయకులు

తిరుమలాయపాలెం: మండలంలోని జల్లెపల్లి ధాన్యం కొనుగోలు సెంటర్‌లో ధాన్యం కొనుగోళ్లలో జాప్యాన్ని నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో రైతులు సోమవారం రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ... రైతులు వడ్లను ఆరబోసి నెలరోజులు కావస్తున్నా ఇంతవ రకు ప్రభుత్వం స్పందించి కొనుగోలు చేయకపో వడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నెలల పాటు కష్టపడి ధాన్యం పండిస్తే నెల రోజులుగా పంటను అమ్ముకునేందుకు ఎండకన వాననక కష్టపడాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి శ్రీను, దాసరి మహేందర్, మట్టా సుధాకర్, దడిదల వెం కన్న, అల్లి శ్రీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

25న మున్సిపల్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు

ఖమ్మంరూరల్: ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఈనెల 25న ఖమ్మంలోని కిమ్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యం లో ఉచిత ఆరోగ్య శిబిరం పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. పెదతండాలోని జలగంగనర్ ఉన్నత పాఠశాల ఆవరణలో వైద్య పరీక్షలు చేస్తారని కార్మికులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసు కోవాలని పేర్కొన్నారు.

సీపీఐ కమిటీ ఎన్నిక

ఖమ్మం మామిళ్లగూడెం: సీపీఐ ఖమ్మం 40వ డివిజన్ కమిటీ కార్యవర్గాన్ని సోమవారం నిర్వహిం చిన డివిజన్ మహాసభలో ఎన్నుకున్నారు. కార్యద ర్శిగా బానాల వీరబాబు, సహాయ కార్యదర్శిగా బానాల శివచరణ్, కార్యవర్గ సభ్యులుగా రామా రావు, భారతమ్మ, శ్రీనివాసరావు, నైనా మహ్మద్, పాకాలపాటి నాగరాజు, మహేష్ బాబు, పవన్, ధనలక్ష్మి, సౌజన్య, విజయలక్ష్మి, కళ్యాణి ఎన్నిక య్యారు. నూతన కార్యవర్గాన్ని జిల్లా కార్యవర్గ సభ్యులు బీజీ క్లెమెంట్‌తో పాటు పలువురు అభినందించారు.

ఘనంగా గంగమ్మతల్లి జాతర


ఆలయం వద్ద బోనాలతో మహిళలు

కామేపల్లి: మండల పరిధిలోని మద్దులపల్లి గ్రామం లో గ్రామస్తులు గంగమ్మతల్లి జాతరను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ లు మేళతాళాలతో నృత్యాలు చేస్తూ, బోనాలను ఎత్తుకొని ప్రదర్శగా సమీపంలోని గంగమ్మతల్లి ఆలయం వద్దకు చేరుకున్నారు. గంగమ్మతల్లికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో పండుగ వాతవరణాన్ని సంతరించుకుంది.

పొలంలో ఫెన్సింగ్ రాళ్లు ధ్వంసం

నేలకొండపల్లి: మండలంలోని మంగాపురం తండాకు చెందిన రైతు ధీరావత్ రాధాకృష్ణ మూర్తి పొలంలో వేసిన ఫెన్సింగ్ రాళ్లను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. గ్రామం లో తాను ధాన్యం వ్యాపారం, ఫెర్టిలైజర్స్ దుకాణం నిర్వహిస్తుండడంతో గిట్టని వారే ఈ పని చేశారని భావిస్తూ ఆయన సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

'భూ భారతి'కి ప్రత్యేక డెస్క్..


విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు

నేలకొండపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టానికి సంబంధించిన దరఖాస్తు లను పరిష్కరించేందుకు స్థానిక ఐకేపీ కార్యాల యంలో ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేశారు. ప్రత్యేక డెస్క్‌లో కంప్యూటరీకరణ పనులను సోమవారం తహసీల్దార్ వి.వెంకటేశ్వర్లు పరిశీలించారు. ప్రత్యేక బృందాలకు వివిధ అం శాలపై సూచనలు అందించారు. పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశిం చారు. రాష్ట్రంలో నేలకొండపల్లి మండలాన్ని పైలెట్ మండలంగా ప్రకటించిన విషయం విధితమే. ఈ మేరకు మండల వ్యాప్తంగా గ్రామసభల్లో వివిధ సమస్యలపై 3,224 దరఖాస్తులు అందాయి.

సీఎస్సీ కేంద్రం ప్రారంభం


ప్రారంభిస్తున్న అధికారులు

కామేపల్లి: మండల పరిధిలోని అడవిమద్దులప ల్లిలో సీఎస్సీ పాయింట్‌ను డీఐ సీఎస్‌పీ ప్రాజెక్టు సీనియర్ మేనేజర్ హరికృష్ణ, ఖమ్మం జిల్లా మేనేజర్ సురేష్ సోమవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికస్వావలంభన సాధిం చాలన్నారు. డిజిటల్ సేవలను వినియోగ దారులకు అందించే విధంగా మహిళలు చైత న్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్సీ కేంద్రాల జిల్లా అధ్యక్షులు మూడ్ మహేందర్, సీఎస్సీ నిర్వాహకురాలు నవీన తదితరులు పాల్గొన్నారు.